క్లుప్తంగా

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

దేవరకొండ : భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని సభ్యత్వ నమోదు జిల్లా ఇన్‌చార్జ్ చెనమోని రాములు పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండ పట్టణంలో ఇప్పటి వరకు 5వేల సాధారణ సభ్యత్వాలు, 35 క్రియాశీల సభ్యత్వాలు నమోదు కాగా మరో 8వేల సాధారణ సభ్యత్వాల నమోదు లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో విజయం సాధించాలన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డుల్లో బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నరేందర్‌రెడ్డి, గుండాల అంజయ్య,కర్నాటి సురేష్,వస్కుల సుధాక రెడ్డి శంకర్, చంధీశ్వర్, బిక్షపతి, జల్దా భాస్కర్, సహదేవులు, హరి పాల్గొన్నారు.

ఫార్మా విజన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా శివ



మిర్యాలగూడ టౌన్ : ఫార్మా విజన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా మిర్యాలగూడ పట్టణానికి చెందిన గొట్టిపర్తి శివను నియమిస్తూ ఏబీవీపీ జిల్లా విభాగ్ ప్రముఖ్ కత్తుల ప్రమోద్ నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈనెల 15, 16వ తేదిలలో సూర్యాపేటలోని వికాస్ ఫార్మసీ కళాశాలలో ఏబీవీపీ విద్యార్థులకు నిర్వహించిన శిక్షణ తరగతుల ముగింపులో ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా గొట్టిపర్తి శివ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫార్మసీ కళాశాలలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనపై ఉన్న నమ్మకంతో రాష్ట్ర, జిల్లా ఏబీవీపీ నాయకత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫార్మా విజన్ కన్వీనర్‌గా నియమించడంతో మరింత బాధ్యత పెరిగిందని, ఏబీవీపీ బలోపేతంకు తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియమకానికి అన్ని విధాలుగా సహకరించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

టీచర్ ఎక్స్‌లెన్స్ అవార్డుకు చందునాయక్ ఎంపిక



అవార్డు అందుకుంటున్న చందునాయక్

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సాయి సిద్ధార్థ పాఠశాలలో వ్యాయామా ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కొర్ర చందు నాయక్ రాష్ట్రస్థాయి టీచర్ ఎక్స్‌లెన్స్ అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని లక్డీకపూల్ లోని భాస్కర ఆడిటోరియంలో శాతావాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ యూ, ఉమేష్ చేతుల మీదుగా చందునాయక్ ఈ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్స్ శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్‌రావుతోపాటు పలువురు ఉపధ్యాయులు చందునాయక్‌ను అభినందించారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : ఆర్టీసీ సేవలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు కోరారు. డిపోకు చెందిన డీలక్స్ బస్సుల్లో ప్రయాణించి లక్కీ డ్రా ద్వారా ఎంపికైన మహిళా ప్రయాణికులకు ఆదివారం ఆయన బహుమతులను అందజేసి మాట్లాడారు. దేవరకొండ డిపోకు చెందిన ఆర్టీసీ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికుల్లో ప్రతి 15రోజులకు ఒకసారి లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

గరిడేపల్లి: రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ చలికంటి నరేష్ హెచ్చరించారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ వాహనాదారులు లారీలు, కోత మిషన్లు, ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్రవాహనాలు రోడ్డుకు అడ్డగోలుగా నిలుపుతున్నారని పేర్కొన్నారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు వరి ధాన్యాన్ని రోడ్డుపై పోయవద్దని, నిర్లక్ష్యంగా మద్యం మత్తులో వాహనాలు నడపడం రాత్రి వేళలో ఎక్కువగా ప్రమాదాలు జగుతున్నాయన్నారు.

గిరిజనులను అరెస్ట్ చేయడం సరికాదు

నేరేడుచర్ల : కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో జరిగిన ఘటనలో గిరిజనులను అరెస్ట్ చేయడం సరికాదని బీఆర్‌ఎస్ హుజూర్‌నగర్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావూడ్యా శ్రీనునాయక్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లగచర్లలో 40లక్షల రూపాయల భూమికి రూ.4లక్షలు మాత్రమే ఇస్తామని అనడంతో ప్రజలు తిరగబడ్డారని పేర్కొన్నారు.11 నెలల కాంగ్రెస్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి కుంటుపడిందన్నారు.

ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటయ్యేనా!

- గతంలో కొండమల్లేపల్లిలో ఏర్పాటుకు ప్రతినిపాదనలు
- రిజిస్ట్రేషన్ కోసం మిర్యాలగూడకు వెళ్లాల్సిందే..
- వాహనదారులకు తప్పని దూరాభారం



ఓ షోరూంలోని నూతన వాహనాలు

దేవరకొండ : దేవరకొండ డివిజన్ పరిధిలోని కొత్త వాహనదారులకు వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఓ వ్యయ ప్రయాసగా మారింది..వాహనదారులకు నిర్ణీత దూరంలో ఆర్టీఏ కార్యాలయం అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. వందల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి ఆర్టీఏ కార్యాలయానికి చేరుకునే క్రమంలో పలువురు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటుండగా మరికొందరు క్షతగాత్రులవుతున్నారు. నల్లగొండ జిల్లాలో కేవలం నల్లగొండ, మిర్యాలగూడ ప్రాంతాల్లో మాత్రమే ఆర్‌టీఏ కార్యాలయాలు ఉండడంతో వాహనదారుల పాలిట ఇబ్బందికరంగా మారింది.

తప్పని ఇబ్బందులు

నూతన వాహనాల రిజిస్ట్రేషన్‌కు గాను నిర్ణీత కాల వ్యవధి ఉంటుంది. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం వాహనదారులు ఒకింత ఆందోళనకు సైతం గురవ్వాల్సిన పరిస్థితి. దేవరకొండ డివిజన్ పరిధిలో నూతన వాహన రిజిస్ట్రేషన్ల కోసం దేవరకొండ పట్టణం నుంచి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న మిర్యాలగూడ ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని డిండి మండలం నుండి వాహనాల రిజిస్ట్రేషన్, లైసెన్స్ కోసం మిర్యాలగూడకు వెళ్లాలంటే సుమారు 120కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాల్సి ఉంటుంది. దీంతో వాహనదారులకు దూర భారం కావడంతో పాటు చాలా మందికి రహదారిపై అవగాహన లేకపోవడంతో కొన్ని సందర్భాల్లో ప్రమాదాలకు గురవుతున్నారు.ఇలా ఎంతోమంది ప్రమాదాలకు గురై క్షతగాత్రులవ్వగా మరికొంత మంది ప్రాణాలు వదిలిన ఘటనలు కూడా ఉన్నాయి.

ప్రతిపాదనలతోనే సరిపెట్టారు

వాహనదారుల సౌకర్యార్థం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటుకు కొన్నేళ్ల క్రితం ప్రతిపాదనలు పంపి హడావుడి చేసిన అధికారులు తర్వాత పెద్దగా పట్టించుకోలేదు. హైదరాబాద్–నాగార్జునసాగర్ రహదారిపై కొండమల్లేపల్లి ఉండడంతో పాటు ఈ ప్రాంతం దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల వారికి సమీప అందుబాటులో ఉంటుంది. కొండమల్లేపల్లిలో ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటు అయితే ఎంతో మంది వాహనదారులకు రిజిస్ట్రేషన్ కోసం దూర ప్రాంత ప్రయాణపు బాధ తప్పడంతో పాటు త్వరితగతిన వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేందుకు ఆస్కారం ఉంటుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఈ దిశగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

120 కిలోమీర్లు వెళ్లాలి



దేవరకొండ డివిజన్ పరిధిలో నూతన వాహనాలను కొనుగోలు చేసిన వారికి వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియకు దూర భారం తప్పడం లేదు. ఇక్కడి షోరూంలలో వాహనాలు కొనుగోలు చేసిన తర్వాత రిజిస్ట్రేషన్ కోసం డిండి మండలం నుండి 120 కిలో మీటర్ల దూరంలోని మిర్యాలగూడకు వెళ్లాలి. ఈ క్రమంలో పలువురు వాహన దారులు ప్రమాదాల భారిన పడిన ఘటనలు కూడా లేకపోలేదు. – మూఢావత్ లాలు, డిండి

ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటుకు కృషి



దేవరకొండ నియోజకవర్గంలో వాహన రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఆర్టీఏ కార్యాలయ ఏర్పాటుకు కృషి చేస్తున్నా. ఇందుకు సంబంధించి రవాణశాఖ ఉన్నతాధికారులతో ఇప్పటికే మాట్లాడాను. అందరికీ అందుబాటులో ఉండే విధంగా కార్యాలయం ఏర్పాటు చేసేందుకు సంబంధిత మంత్రులతో మాట్లాడి త్వరలో సమస్య పరిష్కరిస్తా.

– నేనావత్ బాలునాయక్,ఎమ్మెల్యే,దేవరకొండ

గ్రూప్ - 3 పరీక్షలు తొలిరోజు ప్రశాంతం



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

మిర్యాలగూడ : టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గ్రూప్–3 పరీక్షలు సీసీ కెమెరాలు, పోలీసుల బందోబస్తు నడుమ ప్రారంభమయ్యాయి. మిర్యాలగూడ పట్టణ, మండలంలో 28 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల్లో మొత్తం 7798 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా పేపర్–1 పరీక్షకు 3044 మంది, పేపర్ –2 పరీక్షకు 2930 మంది పరీక్షలు రాశారు. సోమవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పేపర్–3 పరీక్ష ఉంటుందని తెలిపారు. అధికారులు టీజీపీఎస్సీ నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులను తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ సందర్శించి పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు ఉన్నారు.

స్వర్ణోత్సవాలు విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు

చింతపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ నెలలో నిర్వహించే స్వర్ణోత్సవాలు విజయవంతం చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ గ్రామ శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాల నుండి ప్రజాసంఘాల నాయకులు కార్మికులు, మహిళలు, విద్యార్థులు భారీ సంఖ్యలో బహిరంగ సభకు హాజరుకావాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందుంటుందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ పోటీ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. కార్యకర్తలు గ్రామాల్లో కంకణ బద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 30 లోపు సభ్యత నమోదును పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలే వెంకటయ్యసహాయ కార్యదర్శి ఉజ్జిని అంజన్ రావు, కొలుకుల పల్లి కొండల్, గోవిందు ప్రసాద్, గుండ్లపల్లి ఇదిరాములు, ఎండీ శంషుద్దీన్, ఎండీ జావేద్, చింతపల్లి ప్రవీణ్, ఎండీ జలాల్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలు అభినందనీయం



ఎమ్మెల్యే బాలునాయక్‌ను సన్మానిస్తున్న డాక్టర్లు

పెద్దఅడిశర్లపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు.ఆదివారం మండలంలోని వద్దిపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్లగొండ రివర్ నిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో దేవరకొండలో 200 పడకల ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకువస్తానన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, నిత్యం వ్యాయామం, పౌష్టికాహారం తీసుకుంటూ ఉండాలని సూచించారు. అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్న డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డిని ఆయన శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పాల్వాయి వెంకట్‌రెడ్డి, రవిందర్ రెడ్డి, రాజేష్‌రెడ్డి ,ప్రజ్ఞా, రాజేంద్ర, కీర్తి, కాంగ్రెస్ నాయకులు గోవర్దన్‌రెడ్డి, ఎల్లయ్య, సతీష్‌రెడ్డి, బోడ్యానాయక్, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిమిషం నిబంధనలు ఎత్తివేయాలి

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వం నిర్వహించే అన్ని పరీక్షలకు నిమిషం అనే నిబంధనలను ఎత్తివేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ నిమిషం ఆలస్యం నిబంధనలను అధికారులు అమలు చేయడం వలన విద్యార్థుల బంగారు భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రాలకు అనుమతించేది లేదు అంటూ పరీక్షల నిర్వహణ సందర్భంగా ఈ నిబంధనలతో పలువురు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వలన విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఈ నిబంధన గొడ్డలిపెట్టుగా మారిందన్నారు. గ్రూప్–3 పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యం కావడం చాలా మంది అభ్యర్థులు పరీక్షలను రాయలేకపోయారన్నారు. ఇలాంటి నిబంధనలు యూపీఎస్సీ లో కూడా లేవని వెంటనే నిమిషం నిబంధన ఎత్తివేయాలని కోరారు.

డోరు గ్లాస్ వ్యాపారుల సంఘం కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్ జాని

మిర్యాలగూడ టౌన్ : డోర్ గ్లాస్ అసోసియేషన్ మిర్యాలగూడ పట్టణ నూతన కార్యవర్గాన్ని ఆదివారం జర్నలిస్టుల కాలనీలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కాంగ్రెస్ కౌన్సిలర్ జానీ నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, గౌరవ సలహాదారులుగా శిరసనగండ్ల ఈశ్వరాచారి, అధ్యక్షుడిగా శివకోటి భరత్, ఉపాధ్యక్షులుగా అవిరెండ్ల సైదులు, ప్రధాన కార్యదర్శిగా కాతోజు శ్రీనివాసాచారి, సహాయ కార్యదర్శిగా పాలకూర్తి శివ, కోశాధికారిగా శివకోటి భాను ప్రకాశ్, సలహాదారులుగా పగడాల బసవయ్య, మిట్టపల్లి రవి, రాజ్‌పూత్‌కాప్‌సింగ్, కన్వీనర్‌గా పగడాల అజయ్, ఎంఏ అయ్యూబ్, వర్కర్స్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎండీ మోబాన్‌లతో పాటు పలువురి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిశారు. వీరిని ఎమ్మెల్యే సత్కరించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

బాబా ఆలయ ద్వాదశ వారోత్సవాలు ప్రారంభం



పూజలు చేస్తున్న భక్తులు

డిండి: మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం ద్వాదశ వారోత్సవాలు ఆదివారం భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన నగర సంకీర్తన, కాగడ హారతి, అభిషేకం, సంస్థానహారతి, మంటపారాధాన, లక్ష పుష్పార్చన, గణపతి పూజ, లక్ష్మీ గణపతి హోమం, సకల దేవత ప్రీతిహోమం, అష్టలక్ష్మీహోమం తదితర వంటి పూజా కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావడంతో బాబా ఆలయమంతా భక్తులతో కిటకిట లాడింది. భక్తులకు అన్నదానం చేశారు. భక్తి పాటలతో చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ నరసింహ, రమేష్, లక్ష్మీనారాయణ, మల్లయ్య, వెకంకటేశ్వర్లు, పర్వత్‌రెడ్డి పండితులు ఆదిత్యపాండే, ముత్యుంజయ్‌పాండే, శ్రీదేవి, లక్ష్మీ, అన్నపూర్ణ, రాధిక, మంజుల, అమృతవర్షిణీ, అనిత తదితరులు పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

హాలియా : అనుముల మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఏపీఎం కళావతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఉదయం 11గంటలకు నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేదింటి బిడ్డల చదువుకు 'ఎన్‌ఆర్‌ఐల' చేయూత



ఫీజు చెల్లించిన రశీదును బాధిత కుటుంబానికి అందజేస్తున్న నాయకులు

హాలియా : తిరుమలగిరి (సాగర్) మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన యలకాని సైదయ్య ఇటీవల మృతి చెందాడు. కుటుంబ యజమాని మృతి చెందడం వల్ల పిల్లల చదువు కోసం ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎన్‌ఆర్‌ఐలు నెమలి మాధవరెడ్డి, పసుపులేటి శ్రీనివాస్, రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి మృతి చెందిన సైదయ్య పిల్లలు యలకాని కావ్యశ్రీ, శ్రీలక్ష్మి, శివల విద్యాభ్యాసానికి స్కూల్ ఫీజు, బస్సు ఫీజు మొత్తం కలిపి రూ. 25వేలను విశ్వచైతన్య స్కూల్ యాజమాన్యానికి చెల్లించి ఆ రశీదును ఆదివారం బాధిత కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నెమలి శ్రీధర్ రెడ్డి, హాలియా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, గ్రామస్తులు పెద్ద మైసయ్య, చిన్న మైసయ్య, పాల్వాయి విష్ణు, మల్లయ్యచ వెంకటేశ్వర్లు, అంజి, కోటి తదితరులు ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మిర్యాలగూడ : ఈనెల 23న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు దైద సత్యంమాదిగ అన్నారు. ఆదివారం దామరచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సత్యం మాదిగ పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వగా అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ ఏడుకొండలు, తలకొప్పుల సైదులు, సందాల మధు, కోట చంద్రబాబు, ఆకారపు గోపాల్, కొమ్ము దాసు, ఆశీర్వాదం, సందాల సదానందం, సందాల మధు, కాశయ్య, వసంత, బాలకృష్ణ, ప్రసాద్, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

నేటి నుంచి కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షలు



మాట్లాడుతున్న అందె రాంబాబు

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 18 నుంచి 23వ తేదీ వరకు అన్ని జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట చేపట్టే రిలే దీక్షలు విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) జాతీయ కోర్ కమిటీ చైర్మన్ అందె రాంబాబు కోరారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులకు చేయూత పింఛన్ల కింద 4వేలు, వికలాంగులకు రూ.6వేల వాగ్దానాలు చేసిందని, ఆ వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొత్త వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వీహెచ్‌పీఎస్ జాతీయ నాయకులు అహ్మద్‌ఖాన్, మహిళా అధ్యక్షురాలు చైతన్యరెడ్డి, సురేష్, పుట్ట నగేష్, సోమయ్య, శ్రీనివాస్, ఖలీమ్, సద్దాం, సమీర్, గంగాభవాని పాల్గొన్నారు.

సత్తెమ్మ తల్లి గుడి పునర్నిర్మాణానికి తీర్మానం



సత్తెమ్మ దేవతకు పూజలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని 50ఏళ్ల క్రితం వెలిసిన వనం సత్తెమ్మ తల్లి గుడి పునర్‌నిర్మాణానికి కార్యచరణను సిద్ధం చేశారు. ఈ గుడికి సంబంధించిన సభ్యులు ఆదివారం కోలా సైదులు అధ్యతన నిర్వహించిన సమావేశం త్వరలో గుడి నిర్మాణం చేయడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ సందర్భంగా గుడి సభ్యులు మాట్లాడుతూ 50ఏళ్ల క్రితం వెలిసిన వనం సత్తెమ్మ తల్లి గుడి పురాతనం అయిందని, దీనిని స్థానంలోనే గుడి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. ముందుగా సభ్యులు సత్తెమ్మ తల్లికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ గుడి నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సభ్యులు బంటు సైదులు, కొంక వెంకన్న, కొంక దుర్గయ్య, బంటు ప్రతాప్, పర్వనబోయిన ఎల్లయ్య, వెంకన్న, బంటు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

నల్లగొండ క్రైం: పట్టణంలోని బ్రహ్మంగారి గుట్టపై కనకదుర్గమ్మ గుడి వద్ద భక్తులు కట్టిన ముడుపులను కొందరు వ్యక్తులు తొలగించి దహనం చేశారు. దీంతో నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, హైందవ ధర్మాన్ని కాపాడాలని కోరుతూ భక్తులు రామకృష్ణ, నర్సింహారెడ్డి, సైదులు, మురళి, కుమార్, గోపాల్ ఆదివారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేష్

వేములపల్లి : డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడలో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలకు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి డబ్బికార్ మల్లేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సీపీఎం బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు పాదూరి శశిధర్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, నాయకులు రెమడాల పరుశురాములు, పోలెబోయిన వరలక్ష్మీ, పాల్వాయి రాంరెడ్డి, కందుల నాగిరెడ్డి, మద్దిరాల సత్యనారాయణరెడ్డి, శీలం చినసైదులు, రెమడాల భిక్షం, చల్లబొట్ల ప్రణీత్‌రెడ్డి, చైతన్య, సుకన్య, ఎల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, రేణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానం



సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న ఎస్‌ఐ

చింతపల్లి : గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఒక్కొక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమని ఎస్‌ఐ యాదయ్య ఆదివారం మండల పరిధిలోని చాకలి శేరిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో దొంగతనాలు, అల్లర్లు లాంటివి చోటు చేసుకున్న సమయంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో చాకలిశేరిపల్లి మాజీ సర్పంచ్ బొలగోని మల్లమ్మ జంగయ్య గౌడ్, కేశగోని వెంకటేష్ గౌడ్,బోలగోని బుచ్చయ్య గౌడ్, పుప్పాల బాలయ్య, మాచర్ల శ్రీశైలం, ఉడతల శ్రీను, కేశగోని చిన్న రాములు, వడ్డేపల్లి శంకర్, కేశగోని నరసింహ, మామిడి అంజయ్య, మద్దెల నరసింహ, పగడాల నరసింహ, పగడాల రమేష్, ఆకుల జగతయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన



బూరుగడ్డలో స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

హుజూర్‌నగర్‌రూరల్: మండలంలోని బూరుగడ్డలోని నల్ల చెరువుకట్ట పక్కన 20అడుగుల ఎత్తుగల భారీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఆదివారం దాతలు, ప్రజాప్రతినిధులు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మంత్రి ప్రగడ గిరిజాకుమారి రూ.1,05,116లు, మాజీ ఎంపీపీ గూడెపుశ్రీనువాస్ రూ.1,00,116లు, హైదరాబాద్‌కు చెందిన తుమ్మగోటి పద్మజ రూ.1,00,116లు విరాళాలుగా ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గూడెపుశ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, వీరబాబుగౌడ్ పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



చండూరులో డబుల్ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చండూరు : పట్టణంలో చేపడుతున్న సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చండూరు మున్సిపల్ పరిధిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వర్షపు నీరు, డ్రెయినేజీ నీరు సజావుగా వెళ్లేలా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి మాస్టర్‌ప్లాన్ తయారు చేయించి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. చేనేత కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. అనంతరం మున్సిపల్ కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. అదేవిధంగా మండల పరిధిలోని చొప్పరివారిగూడెంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. చామలపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు కొరిమి ఓంకారం, కోడి శ్రీనివాస్, నల్లగంటి మల్లేశం, కొన్‌రెడ్డి యాదయ్య, అనంత చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ పెంచాలని నేటి నుంచి రిలే దీక్షలు

హుజూర్‌నగర్ : దివ్యాంగుల పింఛన్ రూ.4,016 నుంచి రూ. 6,016లకు పెంచాలని కోరుతూ సోమవారం నుంచి సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేయనున్నట్లు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి బాబు తెలిపారు. ఆదివారం స్థానిక టౌన్ హాల్లో నిర్వహించిన హుజూర్‌నగర్ పట్టణ, మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో వీహెచ్‌పీఎస్ నాయకులు లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్, పిచ్చయ్య, పుల్లయ్య, శ్రీను, రూపారాణి, తారాబి, కనకయ్య, వీరబాబు, రాకేష్, వీరనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.